గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గర్భిణుల పౌష్టికాహారం తీసుకుని వైద్య సలహాలు పాటించాలని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ ప్రియాంక అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అంగర పిహెచ్‌సిలో 27 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. హైరిస్క్ గా 5 మంది గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, టి.మేరీమణి, ఎఎన్ఎం లు, అంగనవాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ రత్నకుమారి

అర్జీల పరిష్కారం వేగవంతం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

'స్పందన' కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ స్పందన హాలులో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబులు ఫిర్యాదు దారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, రీ సర్వే ఉపాధి అవకాశాలు కల్పన, సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు, భూ తగాదాలు తదితరాలకు సంబంధించి సుమారు 216 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలన విచారణ ప్రక్రియలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూ అర్జీలు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి సిహెచ్.బాబురావు, డివిఎండిహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, జల వనరుల శాఖ ఇఇ డి.వి.రామ గోపాల్ పంచాయతీరాజ్ ఎస్ఇ కె.చంటిబాబు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కె.తులసి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

మండపేట స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో స్పందనలోని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు తహశీల్దార్ తంగెళ్ల రాజేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు అధికార పార్టీ నాయకుల అండదండలతో మైనింగ్ మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. రాత్రి పగలు తేడాలేకుండా గ్రావెల్ లారీలతో మట్టి తరలింపులు జరుగుతున్నాయని అన్నారు. కొన్ని భూముల విషయంలో కోర్టు తీర్పులను సైతం ధిక్కరించి వీరి కార్యకలాపాలను సాగించడం దారుణం అన్నారు. ప్రభుత్వానికి రూ.కోట్లు ఆదాయం వచ్చే మెట్ట భూములను బహిరంగ వేలం ఎందుకు నిర్వహించట్లేదని అధికారులను ప్రశ్నించారు. మండలంలోని కేశవరం, జెడ్ మేడపాడు, ద్వారపూడి గ్రామాలలో అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇష్టమొచ్చినట్టుగా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు వాదా ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట మండలపరిషత్ కార్యాలయంలో

కొత్తపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ ముక్కంటి తెలిపారు. కొత్తపేట, రావులపాలెం, అయినవిల్లి గ్రామాల నుంచి ఒక్కొక్కటి చొప్పున మూడు అర్జీలు అందించారన్నారు. భూమి ఆన్లైన్, పట్టాదార పాస్ పుస్తకాలు సంబంధించి రైతులు అర్జీలు అందించారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిషోర్ బాబు, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

దశల వారీగా భూ రీ సర్వే పూర్తికి చర్యలు

జిల్లా జెసి ధ్యానచంద్ర

ప్రజాశక్తి-అమలాపురం

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీ సర్వే దశలవారీగా పూర్తిచేసేందుకు చర్యలుచేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం క్షేత్రస్థాయి రెవెన్యూ సర్వే సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ మండల స్థాయి మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించి రీ సర్వే నవరత్నాలు పేదలందరికి ఇళ్ల గృహ నిర్మాణాల తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీసర్వే సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తి చేస్తూ హక్కుపత్రాలు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలను స్టేజ్ కన్వర్షన్ ద్వారా పూర్తి చేసేందుకు గడువులు విధించాలి. అధికారులు సమన్వయంతో డ్వాక్రా రుణాలు రూ.35 వేలు లబ్ధిదారులకు ఇప్పించి గృహ నిర్మాణాలు వేగవంతంచేయాలన్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు మండల అధికారులు తెలియజేయడంతో పాటు దాతల సహకారంతో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని పూర్తిగా తీర్చాలని సూచించారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జివి.సత్యవాణి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య కింద 18 సంవత్సరాల్లోపు అనాథ పిల్లలు అంటే తల్లిని గాని తండ్రిని గాని కోల్పోయిన పిల్లలు ఆదాయపరిమితి లోబడి ఉన్న చిన్నారులు ఆధార్ కార్డు తల్లిదండ్రులలో మరణించిన వారి డెత్ సర్టిఫికెట్, చిన్నారి జనన ధ్రువపత్రం నివాస పత్రాలు సంబంధిత ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ద్వారా సమర్పించాలన్నారు. మండల స్థాయి కమిటీ విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా మిషన్ వాత్సల్య కింద కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.4వేలు రెండేళ్ల పాటు ఇస్తారని తదుపరి ఈ స్కీమును కొనసాగించే అవకాశం ఉందని అన్నారు. మండల స్థాయి కమిటీలు అనాథ పిల్లలు మిషన్ వాత్సల్య పథకాలు వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని అనాథ పిల్లలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి సిహెచ్ బాబురావు, జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వర రావు, గ్రామ వార్డు నోడల్ అధికారి భీమేశ్వరరావు, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇలు కె.చంటి బాబు, కృష్ణారెడ్డి సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా జెసి ధ్యానచంద్ర

పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎపి సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్, సిఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, మెసెంజర్లకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సోమవారం అంబాజీపేట మండల వనరుల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు చెల్లించలేకపోయినా ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నామన్నారు దీనిపై సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి జీతాల బడ్జెట్ విడుదల చేసి ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మండల వనరుల కేంద్రం వద్ద కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

అండర్ -19 క్రికెట్‌కు 'బివిసి' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం బివిసి భట్లపాలెం కళాశాల నందు పాలిటెక్నిక్ చదువుతున్న తిరుమనాథం మురళి రాష్ట్ర అండర్ -19 క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపల్ జెవిజి. రామారావు, ఎఒ జక్కం కష్ణారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ బండారు ఫణి, పీడీ డి.రవణం మాధవి తదితరులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. మురళి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

టి.మురళి

అల్లవరం ఎఎంసి వైస్ ఛైర్మన్‌గా మేరీ కుమారి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అల్లవరం మార్కెట్ కమిటీ(ఎఎంసి) వైస్‌ఛైర్మన్‌గా చల్లపల్లి పంచాయతీ వైరుపేటకు చెందిన బడుగు మేరీ కుమారి సోమవారం నియమితులయ్యారు. ఆమె గతంలో వైస్ ఎంపిపి గా బాధ్యతలు నిర్వర్తించారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి పినిపే విశ్వరూప్ కు ఈ సందర్భంగా మేరీ కుమారి కృతజ్ఞతలు తెలిపారు. మేరీ కుమారి నియామకంపై వైసిపి మండల అధ్యక్ష,కార్యదర్శులు బద్రి బాబ్జి, పి.జయరాజు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మేరీ కుమారి

బార్ అసోసియేషన్ కార్యదర్శి జోగేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి-అయినవిల్లి

అమలాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన బడుగు భాస్కర్ జోగేష్‌ను జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పొద్దోకు నారాయణ రావు పలువురు ప్రముఖులతో కలిసి అభినందనులు తెలిపారు. ముక్తేశ్వరం లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఎస్ ఆర్.వేమన, మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎ.రవి, సామాజిక వేత్త ఎం.రాజేంద్రన్, ఉపాధ్యాయ సంఘ జిల్లా నాయకుడు గోసంగి బంగార్రాజు, న్యాయవాది కొంకి రాజమణి, సర్పంచ్ కాకర బాబ్జి, మోర్త వెంకటేశ్వరరావు, పరమట నాని తదితరులు ఉన్నారు.

ముక్తేశ్వరంలో జోగేష్ ను సన్మానిస్తున్న నాయకులు, ప్రముఖులు

రైతుబజార్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు సుమారు రూ.20 లక్షలతో మండల స్థాయిలో ఏర్పాటు చేసిన రైతు బజార్ ను గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, మండల వైసిపి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులు హోదాలో ఎంఎల్ఎ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దళారి వ్యవస్థను రూపుమాపేందుకు నేరుగా సన్నకారు రైతులు సరసమైన ధరలకు కూరగాయలను విక్రయించుకునేలా రైతు బజార్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఎస్టేట్ అధికారి నిర్ణయించిన ధరల పట్టిక బోర్డులను ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి, చెముడులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, మాజీ ఎఎంసి చైర్మన్ తమ్మన సుబ్బలక్ష్మి తహశీల్దార్ ఐపి.శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణుల సోమవారం నిరసన తెలిపాయి.

మండపేట పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి శ్రేణులతో కలసి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ ఎడి తిరుమలరావుకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు,వాదా ప్రసాదరావు, సల్మాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** ఏడుసార్లు విద్యుత్తు చార్జీలు పెంపుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారం మీద భారం మోపిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపుదలను నిరసిస్తూ కొత్తపేట విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను, దరణాల రామకష్ణ, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం** మండల టిడిపి ఆధ్వర్యంలో రావులపాలెం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద చార్జీలు పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి కార్యాలయం నుంచి విద్యుత్ కార్యాలయానికి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొద్దిసేపు నినాదాలు చేసి ఎలక్ట్రికల్ ఎఇకి మెమొరాండం అందజేశారు. **అయినవిల్లి** మండలంలోని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ అధ్యక్షతన పెంచిన విద్యుత్ చార్జీలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర హెచ్‌ఆర్‌డి సభ్యులు నేదునూరి వీర్రాజు, విభిన్న ప్రతిభవంతుల కార్యదర్శి కళ్లేపల్లి వెంకట సుబ్బరాజు, సర్పంచుల సమాఖ్య ఉపాధ్యక్షులు కాకర బాబ్జి, అధికార ప్రతినిధి బొబ్బా ప్రభాత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడుపూడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు విద్యుత్ సబ్ స్టేషన్ కి వెళ్లిన టిడిపి నేతలకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో స్థానిక సబ్ స్టేషన్ ఆవరణలో ఉన్న వృక్షానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మెర్ల గోపాల స్వామి, ఈదల నల్లబాబు, వంటిపల్లి సతీష్, రామనుజుల శేషయ్య, దండంగి మమత తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపాయి. కార్యక్రమంలో బోనం బాబు, మద్దాల నాగబాబు, పెదపట్నంలంక సర్పంచ్ సుందర నీడి రాజేష్ కుమార్, సదా బాబ్జి, కార్యకర్తలు పాల్గొన్నారు. **అమలాపురం** అమలాపురం టిడిపి ఇన్‌ఛార్జి అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి పార్టీ శ్రేణులతో కలిసి విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కె.గంగవరం మండలం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెంచిన విద్యుత్ ఛార్జీల పై నిరసన తెలియజేశారు.. కార్యక్రమంలో మరివాడ చిన్నికష్ణ , మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్, తదితరులు పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డిసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ పట్టణంలోని శీలంవారి సావరం నందు గల విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు గరికపాటి సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ ఉప్పలగుప్తం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ర్యాలీ నిర్వహించారు. **కాట్రేనికోన** పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి కరెంట్ కోతలును అరికట్టాలని కోరుతూ మండల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి ధర్నా చేపట్టి నిరసన తెలియజేశారు. **కపిలేశ్వరపురం** విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ మండల టిడిపి అధ్యక్షుడు ముత్యాల వెంకట ఆధ్వర్యంలో వెదురుమూడి సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. **అంబాజీపేట** అంబాజీపేట మండల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి అధ్యక్షకార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, డివివి.సత్యనారాయణ, బి.పెదబాబు, రవణం రాము, దువూరి సురేష్, దొమ్మేటి శ్యామ్, ఎన్.వి.సుబ్బారావు, బాల విజయారావు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

అంబాజీపేటలో టిడిపి శ్రేణుల నిరసన

ఆందోళన అనంతరం వినతి పత్రం అందజేస్తున్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల

పనులు ప్రారంభిస్తున్న విలస గ్రామ సర్పంచ్

విలసలో 'ఉపాధి హామీ' పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అయినవిల్లి

విలస గ్రామంలో 2023-2024కు సంబంధించి ఉపాధి హామీ చట్టం పనులను సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ సోమవారం కొబ్బరికాయి కొట్టి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కూలీలకు ఉపాధి, ఆర్థిక భరోసా వెసులు బాటు కల్పించడం సంతోషదాయకమన్నారు. ఈ ఉపాధి హామీ చట్టాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాళ్వా కోతలు ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని దంగేరు గ్రామంలో సోమవారం నుండి దాళ్వా వరి కోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో అధికశాతం మంది రైతులు బొండాలు రకం సాగు చేశారు. ఈ సారి బొండాలు రకానికి మంచి ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. కె.గంగవరం మండలంలో మొత్తం 15 వేల ఎకరాల్లో వరి పంట సాగుచేశారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని ప్రజాప్రతినిధులు అన్నారు. జిల్లాలో పలుచోట్ల మా నమ్మకం నువ్వే జగన్, గడప..గడపకూ మనప్రభుత్వ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

మండపేట ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం పట్టణ పరిధిలో 16వ వార్డు కౌన్సిలర్ మెండి బాపిరాజు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తోట మాట్లాడుతూ సంక్షేమ ఫలాలతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు, కో ఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకష్ణ, కౌన్సిలర్లు పోతంశెట్టి వర ప్రసాద్, చిట్టూరి సతీష్, కొవ్వాడ బేబీ, శెట్టి కళ్యాణి, గ్రంధి శ్రీనివాస్, మొండి భవానీ మురళి, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, గృహ సారథులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణంలోని 30వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం 30వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి ప్రస్తుత వైసిపి పాలనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సానుకూలంగా స్పందించిన వారి ఇళ్ల వద్ద మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో కన్వీనర్లు సుంకర శ్రీను, ఉప్పులూరి సురేఖ, గృహ సారథులు చిక్కం కొండ, విశ్వనాథం రాంబాబు, ఏడిద రవి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆర్పీలు పాల్గొన్నారు. **ఆలమూరు** సోమవారం రెండవ విడుత గడప.. గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని పెనికేరులో సర్పంచ్ వనం చిన్నావతి జార్జి బాబు, వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జుత్తుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ కార్యక్రమాలు గురించి చిర్ల వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు, వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మోరంపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

పెనికేరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ శిక్షకుల జిల్లా అధ్యక్షునిగా అబ్బులు

ప్రజాశక్తి-రావులపాలెం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ శిక్షకుల జిల్లా అధ్యక్షునిగా తాతపూడి అబ్బులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన సెల్ఫ్ డిఫెన్స్ కార్యవర్గ సమావేశం రావులపాలెంలోని సిఆర్‌సిలో జరిగింది. సమావేశంలో మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ల జిల్లా అధ్యక్షునిగా తాతపూడి అబ్బులు, జనరల్ సెక్రెటరీగా పడాల అంజిని, కోశాధికారిగా బికె.రత్నం, కార్యవర్గ సభ్యులుగా వైస్ ప్రెసిడెంట్ బి.చిన్న, జాయింట్ సెక్రటరీగా టివి.వెంకటలక్ష్మి, చిర్రా నాగరాజు, కె.శంకర్, అంజని కుమార్, ఎన్.బాబురావు, అరుగుల రమేష్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విక్టరీ సంస్థల అధినేత, సిఆర్‌సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి(విక్టరీ వెం కటరెడ్డి) హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మన కోనసీమ జిల్లాలో విద్యార్థులందరకి ఉత్తమ శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనపరిచే విధంగా విద్యార్థులను తయారు చేయాలని శిక్షకులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సెల్ఫ్ డిఫెన్స్ కార్యవర్గాన్ని సిఆర్‌సి అధ్యక్షులు తాడి నాగమోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ అశోక్ రెడ్డి అభినందించారు.

తాతపూడి అబ్బులు

టాలెంట్ టెస్ట్‌లో 'క్రాంతి భారతి' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కొత్తపేట

గత డిసెంబర్ 12న నిర్వహించిన గోదావరి మాథ్స్, సైన్స్ టాలెంట్ టెస్ట్ లో కాంతి భారతి విద్యార్థి కడలి రామ్ చరణ్ (6వ తరగతి) ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ బహుమతి సాధించిన నట్లు విద్యా సంస్థ డైరెక్టర్ తోట సత్యవాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన రామ్ చరణ్‌ను ఎంఎల్ఎ చిర్ల జగ్గారెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు, ఎంపిపి మార్గాన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యులు గూడపాటి రమాదేవి, విద్యాశాఖ అధికారి ఎం.హరి ప్రసాద్ అభినందించారు.

అభినందనలు తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

దాతకు చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మురమళ్ళ వీరేశ్వరస్వామి నిత్యాన్నదాన ట్రస్ట్ కి సోమవారం కాకినాడ కి చెందిన గునిశెట్టి శ్రీనివాస్ సుదర్శన్ రూ.1,01,116 విరాళం ఆలయ ఛైర్మన్ పెన్మత్స వాసురాజుకి అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఇఒ మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. తొలుత దాతకు ప్రత్యేక దర్శనం చేయించి, ఆలయ మర్యాదలతో శేష వస్త్రం, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఛైర్మన్ కొలిశెట్టి గంగబాబు, ఆలయ పర్యవేక్షణధికారి బి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

అలా అని ప్రశ్నిస్తే.. థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారురా బాబూ..!!

నేరాలు ఘోరాలు

గోపాలపురం సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు చోట్ల కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

జగ్గంపేట పిచ్చికుక్క దాడిలో 25 మందికి గాయాలయ్యాయి జగ్గంపేటలోని దేవి సెంటర్లో సోమవారం ఉదయం కాట్రావులపల్లి గ్రామం వైపు నుంచి దేవి సెంటర్ వద్ద కనిపించిన వారిపై దాడిచేసి గాయపరిచింది. గాయపడిన వారు జగ్గంపేట సిహెచ్‌సి ఆసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. చికిత్స చేయించుకున్న 25 మందికి ప్రథమ చికిత్స చేసి వారిలో పదిమందిని హిమోగ్లోబిన్ యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కోసం కాకినాడ జనరల్ ఆసుపత్రికి పంపించినట్టు జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రమేష్ తెలిపారు. కుక్క కాటుకు గురైన వారు క్రమం తప్పకుండా నాలుగుసార్లు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వాడాలన్నారు. జగ్గంపేట సచివాలయ అధికారులు వివరణ కోరగా తాము ఈ ఏడాదిలో పలుసార్లు కుక్కలను పట్టించామని గ్రామంలోని కుక్కలు బెడద తక్కువగా ఉందన్నారు అయితే పక్క గ్రామం వైపు నుంచి కుక్క వచ్చి పలువురిని గాయపరిచినట్టు వచ్చిన సమాచారం మేరకు వెంటనే తమ సిబ్బందితో కుక్కను పట్టించామన్నారు. ముందస్తు జాగ్రత్తగా గ్రామంలోని ఎక్కడ కుక్కలు తిరగకుండా చర్యలు తీసుకుంటామని వై.గణేష్ బాబు తెలిపారు. **గోపాలపురం** కుక్క దాడి చేయడంతో ఏడుగురికి గాయాలు అయ్యాయి. వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో గోపాలపురం సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ఇవి.. తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేటలో గాంధీ బొమ్మ వీధిలో ఒక కుక్క దాడి చేసి ఏడుగురిని గాయపరిచిందన్నారు. అందులో ముగ్గురు చిన్నారులు తాడేపల్లి అస్మిత గ్రేసీ, కస్సే అభివర్ధన్ కుమార్, పోలిమాటి మణికంఠకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం గోపాలపురం సిహెచ్‌సికి తరలించారన్నారు. మిగిలిన వారికి అన్నదేవరపేట పిహెచ్‌సి నందు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. డాక్టర్ చైతన్య రాజు మాట్లాడుతూ కుక్క దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వారు కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేస్తామన్నారు. అయితే బాధిత తల్లిదండ్రులు తాడేపల్లి దాసు, పోలిమాటి శ్రీను, కస్సే సురేష్ మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు బెడద ఎక్కువైందని అన్నారు. పంచాయతీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత పంచాయతీ అధికారులు వెంటనే కుక్కలను పట్టుకుని మాకు, మా పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. కోరారు.

కోడి పందేలపై దాడిలో పలువురి అరెస్ట్

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో కోడిపందేలపై పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8,640, 5 ద్విచక్ర వాహనాలు,7 సెల్ ఫోన్లు, ఒక పుంజును, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. వేరొక దాడిలో పోతినీడి పాలెం గ్రామంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3600, 2 కోడిపుంజులు, 2 కోడి కత్తులను స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు నల్లజర్ల పోలీసులు తెలిపారు.

మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బడుగువానిలంకలో చెత్తకు నిప్పు
మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంకలో సోమవారం ఘోర అగ్ని ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. బివిలంక శివారున గ్రామానికి ఆనుకుని చెత్త ఉంది. దీనికి స్థానికులు నిప్పు పెట్టడంతో అగ్నికీలలు చెలరేగాయి. దీంతో సమాచారం తెలుసుకున్న సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, ఉప సర్పంచ్ పినమాల జ్యోతి తాతాజీ, వైసిపి నేతలు కటారి గంగరాజు, కటారి కుమార్, యువకులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. వీరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేశారు. రాజమహేంద్రవరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ఘటనలో మేకల మందకు సంబంధించి ఏర్పాటు చేసిన కంచె పూర్తిగా కాలిపోయింది. పలు మేకలకు స్వల్ప గాయాలయ్యాయి.

నేడు జ్యోతి రావు పూలే జయంతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్లో మంగళవారం 9 ఉదయం గంటలకు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు బిసి సంఘం నాయకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ గ్రామ బిసి సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద జరిగే ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జె.మల్లికార్జునుడు కోరారు.

బాలిక వైద్య ఖర్చులకు ప్రవీణ్ చక్రవర్తి సాయం

చికిత్స పొందుతున్న సౌమ్య

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద గల మెడికవర్ హాస్పిటల్లో బోన్ మ్యారో లుకేమియా మూడో స్థాయిలో ఉన్న క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న శికోలు సౌమ్య కాకినాడ చొల్లంగి సాంఘిక సంక్షేమ హస్టల్లో 10వ తరగతి చదువుతోంది. తల్లి దండ్రులు పేదవారు కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త కేటీసీ విద్యాసంస్థల అధినేత ప్రవీణ్ చక్రవర్తి సోమవారం మెడికవర్ యాజమాన్యానికి రూ.25 వేలు బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు విద్యార్థిని త్వరగా కోలుకోవాలని అవసరమైతే తాను మళ్ళీ తన వంతు సహాయం అందజేస్తానని తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన టిడిపి మహిళా నాయకులు

కల్తీ మద్యం, బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కల్తీ మద్యం, బ్లాక్ మార్కెట్ విక్రయాలు అరికట్టాలని కాకినాడ మాజీ మేయర్, జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమలకు కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి, తెలుగు మహిళా నాయకురాలు సోమవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మకాల వల్ల మద్యం సేవించిన చాలామంది తీవ్ర అనారోగ్యాల పాలై మరణిస్తున్నారని తెలిపారు. పభుత్వం వెంటనే స్పందించి కల్తీ మద్యం అరికట్టి, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలను విక్రయించ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బదిలీ అయిన కమిషనర్ రమేష్‌ను సత్కరిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

మాజీ కమిషనర్ రమేష్‌కు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇప్పటి వరకు పనిచేసి బదిలీపై వెళుతున్న కె.రమేష్‌కు సోమవారం కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ విభాగాధిపతులు,, ఉద్యోగులు కమిషనర్ రమేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తొలుత ఎడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కమిషనర్ రమేష్ ఎంతో సహకారం అందించారన్నారు. తనకు జరిగిన సత్కారానికి కమిషనర్ రమేష్ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో కాకినాడలో సంతృప్తికరమైన సేవలు అందించగలిగానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకట్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, డిసిపి హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, ఆర్వో చెక్కా రమణ, ఏవో శిరీష్, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఆయా విభాగాలు సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డిఎలు చెల్లించాలని ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు 7 డిఏలు బకాయిలు ఉన్న పరిస్థితి దేశ చరిత్రలో ఎక్కడా లేదని కానీ అది ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కనిపిస్తున్న దుస్థితి ఏర్పడిందని ఎపి జెఎసి అమరావతి కాకినాడ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జెఎసి రాష్ట్ర శాఖ దశలవారీ పోరాటంలో భాగంగా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, అత్యవర సమయంలో ఉపయోగం కోసం దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములు కూడా సకాలంలో అందక కుటుంబం సభ్యుల అనారోగ్యం పాలైతే మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో నేడు రాష్ట్రంలోనే ప్రభుత్వ ఉద్యోగులు దుర్భర జీవితం గడుపడం దేనికి సంకేతం అని అన్నారు. పిల్లల యుక్త వయస్సు దాటిన వారికి వివాహాలు ్ర చేయలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. కనీసం తమ పే స్కేల్ గణాంకాలు ఎలా ఉన్నాయో అనే సమాచారం ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి తెలుస్తోందన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సంక్షమానికి మేలు చేస్తారని చెప్పి నేటికి

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న ఎపి జెఎసి నాయకులు

రూ.22 వేల కోట్ల సొమ్ములు బకాయిలు పెట్టి, వాటిని ఇమ్మని అడిగితే నేరస్తులుగా జమకట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పలు దఫాలు ప్రభుత్వ ప్రతినిధులతో సమస్య విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో తిరిగి దశల వారీగా శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పితాని త్రినాథరావు, శ్రీనివాస్ రావు, దుర్గాప్రసాద్ తదితులున్నారు.

మాజీ సర్పంచ్‌కు స్థిర నివాసం కల్పించండి

- జనసేన ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తూర్పు పాకలు గ్రామం మాజీ సర్పంచ్ సురవరపు సుబ్బాయమ్మ వృద్ధాప్యంలో నిలువ నీడ లేక అవస్థలు పడుతున్నందున ఆమెకు స్థలం కేటాయించి ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి (బాబు)సోమవారం ఆర్‌డిఒ జె సీతారామారావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ 30 ఏళ్ల క్రితం తూర్పు పాకల గ్రామంతో బయటి గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేని సమయంలో ఆమె సర్పంచ్‌గా ప్రస్తుతం ఉన్న వంతెన నిర్మాణానికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆమె దీనస్థితిని చూసి గ్రామ పెద్దలు గ్రామంలో సగం కట్టి వదిలేసిన ప్రభుత్వ భవనంలో తల దాచుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు. సర్పంచ్‌గా ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఆమెకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి ఆర్‌డిఒ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న రామస్వామి

కార్యక్రమంలో తూర్పు పాకల గ్రామ పెద్దలు ఉలవ కాయల బాబి,పసుపులేటి దుర్గ బాబు,పేరెపురెడ్డి వీరబాబు, తోట శ్రీను, లక్కాకుల వీరబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, నియోజకవర్గ సమన్వయకర్త ఎం సాయి, వీర మహిళ పెంకె వెంకటలక్ష్మి, త్రిపురగిరి చంద్రముఖి, జనసేన యువత అధ్యక్షులు తమనార లక్ష్మణ్ దివాకర్, మలిరెడ్డి బుచ్చిరాజు, కండవిల్లి సత్య నారాయణ, సమ్మంగి సాయి, జక్కుల అభి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిన మద్యం షాపులు మూసివేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులు మూసివేయాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ గాంధీ జయంతికి మద్యం షాపులకు సెలవు దినంగా ప్రకటిస్తుందని అలాగే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి కూడా సెలవుదినంగా ప్రకటించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో మద్యాన్ని నిషేధిస్తానన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్య నారాయణ, జన విజ్ఞాన వేదిక

తహశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జిల్లా నాయకులు వి.సత్యనారాయణ రెడ్డి, ఏలేటి నాని బాబు, వనపర్తి సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ మాల మహా గర్జన రాష్ట్ర అధ్యక్షులు దానం లాజర్ బాబు, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా కన్వీనర్ కె.సింహాచలం, న్యాయవాది కొంగు నూకరాజు , దళిత బహుజన పార్టీ నాయకులు రాజాల నాగేశ్వరరావు, జెవివి నాయకులు గుర్రాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి గ్రామంలోని సర్వే నంబర్ 9 లో సుమారు 57 సెంట్లు విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది మతం ముసుగులో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే ఈ భూమిని పరిరక్షించాలని కోరుతూ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి) సోమవారం ఆర్డిఓ జె సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమి ఎంతో విలువైనదని ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వెంటనే ఈ భూమి వద్ద ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ఆర్‌డిఒ సీతారామారావు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఆర్‌డిఒ సీతారామారావుకు సమస్యను వివరిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

యానాం వార్తలు

నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ

ప్రజాశక్తి - యానాం

వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించి,యానాం కనకాల పేట శివారులో ఉన్న వాటర్ పంపు హౌస్‌ను ఆయన పరిశీలించారు. ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందనే హెచ్చరికలు దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ రూపకల్పన చేయాలని అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో మాట్లాడినట్లు తెలిపారు. మంచినీటి చెరువులను ముందస్తుగా నింపాలని, యానాం ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిడబ్ల్యుడి శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

పంప్ హౌస్ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్

విజేతలకు చెక్కును అందిస్తున్న ఆర్ఎఒ మునుస్వామి

క్విజ్ పోటీల్లో వికలాంగ విద్యార్థులకు ద్వితీయ స్థానం

బెంగళూరుకు సంబంధించిన సేవా ఇన్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో యానాం ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులు సన్నంశెట్టి సాయి విరాట్, సంగాడి ఏసు రాజులకు ఆర్ ఏ ఓ మునిస్వామి చేతుల మీదుగా సోమవారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యా శ్రీనివాసు,చైల్డ్ లైన్ సిబ్బంది తాతారావు,నూక రత్నం,విజయలక్ష్మి,డి వీరవేణి, షరీఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

13న రక్తదాన శిబిరం

ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించ ుకుని స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనకాల రాజు, వడ్డీ ఏడు కొండలు, సబ్బతి లోకేశ్వర రావుల ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, ఎస్‌పి రఘునాయిగం పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా రక్తదాన శిబిరం యొక్క ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.

ఎంఎల్ఎ అశోక్‌కు ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

భీమేశ్వరాలయంలో 'జయహో జనార్ధన్' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో జయహో జనార్దన్ చిత్ర యూనిట్ సందడి చేసింది. పానుగంటి ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న పానుగంటి శరత్ రెడ్డి నిర్మాత స్వీయ దర్శకత్వంలో ఈ సినిమా షూటింగ్ ద్రాక్షారామ పరిసరాలు, కోనసీమ పరిసర ప్రాంతాల్లో రెండో షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్, నటీనటులు సోమవారం భీమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ చిత్రంలో హీరోగా విక్రమ్ కష్ణ, హీరోయిన్ గా రమ్యశ్రీ నటిస్తుండగా, ముఖ్యపాత్రలో చలాకీ చంటి, అదుర్స్ రఘు, మైమ్ మధు, దయానంద్, జబర్దస్త్ రాజమౌళి, బివిఎం శివశంకర్, నెమలి రాజు నటిసున్నారు.

ఆలయంలో చిత్ర యూనిట్

లయన్స్ విజన్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అన్నార్తులకు ఆహారాన్ని అందించాలనే లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. అ దిశగా విజన్ క్లబ్ సభ్యులు ప్రతినెలా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వందలాది రోగులకు, వారి సహాయ కులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, ప్రతి నెల దీర్ఘకాలిక రోగులకు బియ్యం, నిత్యవసర సరుకులు సమకూరుస్తున్నారన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు. క్లబ్ కార్యదర్శి నాగిరెడ్డి లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీవాణి, న్యాయవాది యనమల రామం, డాక్టర్ శిరీష, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వాస్పత్రిలో అన్నదానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

తమ 25వ పెళ్లిరోజు జరుపుకుంటున్న ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామానికి చెందిన మామిడి నరసింహమూర్తి, అనంతలక్ష్మి దంపతులు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపిపి గొల్ల క్రాంతి సుధాకర్, తహశీల్దార్ పిండి గోపాలకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు పేరుతో ధనాన్ని వృథా చేయకుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్చార్జ్ రామిశెట్టి చిన్నబాబు, ఏనుగు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గొంతెన సురేష్, మండల విద్యాధికారి పవన్ కుమార్ వైద్యుల గీతాసుధ ఉన్నారు

ఆర్య వైశ్య సేవా సంఘం ఎన్నిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఆర్యవైశ్య సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. పారిశ్రామిక వేత్త మట్టే శ్రీనుబాబు అధ్యక్షతన సంఘ భవనంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా తమ్మన శ్రీనివాసరావు, కొత్త రెడ్డయ్య, వేముల కృష్ణ,అధ్యక్షులుగా మట్టే శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగా మండవిల్లి శ్రీనివాస్, బొండాడ సరన్న, అద్దేపల్లి చినబాబు, కాపుగంటి కామేశ్వరరావు, కార్యదర్శిగా గ్రంధి గోపాల్, సహాయ కార్యదర్శులుగా వేముల సతీష్,తాళ్లూరి శ్యామ్,అద్దేపల్లి రమేష్,జల్లూరి వీర్రాజు,కోశాధికారిగా శ్రీరామ్ ప్రకాష్,అడ్వైజరీ కమిటీ సభ్యులుగా తాళ్లూరి ప్రసాద్, మండవిల్లి భాస్కరరావు, పెనుగొండ వెంకటరావు, తమ్మన సత్యనారాయణలతో పాటు మరో 13 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

పెద్దాపురంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని పలు వార్డులలో ,మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, ఆరేళ్ల వీరరాఘవ, వాసంశెట్టి గంగ, నీలంశెట్టి అమ్మాజీ, తాటికొండ వెంకటలక్ష్మి, పెంటకోట సత్తిబాబు, పప్పల దుర్గ, యండమూరి విజయలక్ష్మి,తూర్పు పాకలు వైసిపి ఇంచార్జ్ పడాల వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ నాయకులు

పలువురికి భోజనాలు అందజేత

ప్రజాశక్తి -తాళ్ళరేవు

స్థానిక తాళ్లరేవు లయన్స్ క్లబ్ పేదలకు ఉచితంగా భోజనం అందించే లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ పథకానికి సోమవారంతో వంద రోజులు పూర్తి చేసుకున్నట్లు తాళ్లరేవు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాళ్లరేవు డిప్యూటీ తహశీల్దార్ ఎం.సూరిబాబు తనయుడు అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పలువురు నిరుపేదలకు భోజనం క్యారేజీలు, పండ్లు అందజేశారు. తాళ్ళరేవు ఆసుపత్రి లో బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంద రోజులుగా సహకరిస్తున్న దాతలకు క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశిల్దార్ పోతురాజు, క్లబ్ కార్యదర్శి భగవాన్, దత్తు, సతీష్ రాజు, కొప్పిశెట్టి బాబి, శ్రీధర్, ఆదినారాయణ, రాయపరాజు, అందే కాశీరాజు, సిహెచ్‌సి వైద్యురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

ముప్పై ఏళ్లగా సాగు చేసుకుంటున్న అసైన్డ్ రైతులకు వెంటనే పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు జె సత్తిబాబు డిమాండ్ చేశారు. ఆలమూరు మండలం బడుగువానిలంకలో పట్టాదారులు 22 ఏళ్లగా సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వ అడంగల్ లో పేర్లు నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్పందనలో కలెక్టర్ హిమాన్ష శుక్లాకు అందించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, రంప జాను, తుళ్లూరు ప్రేమఆనందం, ఉండ్రాజావరపు అబ్బులు, బడుగు వెంకట్రావు, బడుగు కళావతి, రాజు, ఉండ్రాజవరపు చంద్ర రావు, సూర్యారావుతదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సత్యసాయి సేవా సంస్థ

ప్రజాశక్తి -మామిడికుదురు

పేదలకు అండగా సత్యసాయి సేవా సంస్థ నిలుస్తుందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు అన్నారు. వరద బాధితుల కోసం సంస్థ పెదపట్నం లంకలో 2, పాసర్లపూడిలంకలో 3, నిర్మించిన గృహాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.రెండు లక్షలు వెచ్చిం చామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సుందర నీడి రాజేష్ కుమార్, కొనుకు ప్రేమ జ్యోతి, తెల్లగా రెడ్డి సూర్యప్రకాశరావు, జిల్లా అధ్యక్షులు అడబాల కొండల బాబు, వై.గోవింద్ రావు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో :: అమలాపురం
ఓ.ఎస్.నెం. 20/2022

Between:
Yakkala Sri Lakshmi ...వాది
AND
Suggu Rekha and Others ...ప్రతివాదులు

పేపరు ప్రకటన

డి-3 ప్రతివాది:
Tata Alekya, W/o. Rajesh, D/o. Suggu Kasi Viswanadham, Suggu Plaza, D.No. 2-2-14, Near Subbalamma Temple, Devangula Street, Amalapuram, E.G.Dist.

పై నెంబరు దావాలో ఓ.ఎస్. నెం. 20/2022లో 3వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా 3వ ప్రతివాది అయిన మీకు తెలియపరుచుచున్నాము. వాయిదా **ది.19-04-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరుకోవలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా తేదీ: 19-04-2023, సమయం: 10:30 ని॥లకు

DOMMETI VENKATESWARA RAO
Advocate, Amalapuram.
Cell: 98498 61296

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా తండ్రిగారైన **దివ్వి రత్తాలు గారి కుమార్డు దివ్వి నారాయణరావు,** రాజమండ్రి కాపురస్తులు దివి. 02-04-2018వ తేదీన రిజిష్టర్డు స్థిరాస్తి సెటిల్‌మెంట్ **దస్తావేజు నెంబరు 1843 ఆఫ్ 2018** లే-అవుట్ ప్లాట్ నెంబరు 38, చ॥గ॥ 132-5లు, సమీప డోరు నెంబరు 4-80, పాలకొల్లు, ప॥గో॥జిల్లాలోనిది నాకు సంక్రమింప చేసిన దానిని దివి. 06-04-2023వ తేదీన ఉదయం సుమారు 11 గం॥లకు రాజమహేంద్రవరం పోస్టల్ కాలనీ, నారాయణి శ్రీనివాసం అపార్ట్‌మెంట్ డోర్ నెం. 79-7-44/11 నుండి ప్రకాష్‌నగర్, రాజమండ్రి రౌండు పార్కు వద్ద గల జిరాక్స్ సెంటర్‌లో కలరు జిరాక్స్ తీసుకునే నిమిత్తం వెళ్ళగా సదరు ఒరిజినల్ దస్తావేజు కవరుతో సహా నా వాహనం నుండి పడిపోయినది. ఎవరికైనా దొరికినచో మూడు రోజులలోగా నాకు తెలియచేయండి లేదా అందచేయండి.

దివ్వి అయ్యప్పస్వామి
డో.నెం. 79-7-44/1,
నారాయణి శ్రీనివాసం అపార్ట్‌మెంట్
రాజమండ్రి పోస్టల్ కాలనీ, రాజమండ్రి
10-4-2023 సెల్: 8421768833

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.యస్. నెం. 265/2018

పార్టీలు:
తూలూరి వీర్రాజు **-అప్పిలెంటు**
మరియు
కొత్తపల్లి రాజ్‌కుమార్ **-రెస్పాండెంటు**

కొత్తపల్లి రాజ్‌కుమార్, (తండ్రి) అబ్దుల్ సయ్యద్, హిందువు, వయస్సు 36 సం॥లు, బాలాజీపేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై అప్పిలెంటు మీపై దాఖలు చేసిన పై అప్పీలు మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 25-04-2023వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 25-04-2023వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై అప్పీలు మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు
రాజమహేంద్రవరం